# శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా

నవంబర్ 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 6


ప్రియ సోదరీసోదరులారా,

ప్రణామములు

ఎకోస్ ఇండియాకు నమోదు చేసుకునే వారి సంఖ్య మరియు వీటికి విషయసేకరణలు వ్యాప్తి చెందుటను గమనించిన మాకు ఎంతగానో ఆనంద దాయకమ్మైనది. ఈ సంచిక కొరకై చాలా జోన్ లన్నింటి నుండి ఎన్నో వ్యాసాలు మాకు అందాయి. 2009 జూలై తిరుపూర్‌లో మన ఎకోస్ ఇండియా వాలంటీర్ల సమావేశం తరువాత వ్యాసాల యొక్క నాణ్యత మరియు విషయసేకరణలు కూడా మెరుగై నవి. పరిమితమ్మైన స్థలాభావం కారణంచే వ్యాసము లను ఎంపిక చేయడం కష్టతరం అవుతోంది.

ఈ సంచికలో మాస్టర్‌గారి ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటక మరియు పశ్చిమ బెంగాల్‌ల గుండా చేసిన పర్యటనల విశేషాలు, కోల్‌కతా సమీపంలోని ఖరగ్ పూర్ నందు రెండవ క్రెస్ట్ ప్రారంభోత్సవము ఈ పర్యటనలోని ముఖ్యాంశములు.

చెన్నై మనపాక్కం ఆశ్రమము దీపావళి పండుగ కార్యక్రమములతో కోలాహలంగా ఉంది.

వివిధ జోన్‌లలో నిర్వహింపబడిన ఎన్నో శిక్షణా కార్య క్రమములు మరియు ఓపెన్‌హౌస్‌లు, బెంగుళూరు లోని యువత కార్యక్రమము, ప్రాంతీయ సమావేశములు, జైపూర్ మరియు ఎర్నాకులంలోని VBSE కార్యక్రమములు మరియు ఉత్తరాఖండ్ లోని ప్రశిక్షకుల సమావేశములను కూడా మేము ఇందు చేర్చడం జరిగింది. 'కాంతి కేంద్రం' శీర్షికన పన్వేల్ ఆశ్రమం గూర్చి వ్రాయడమ్మైంది.

ఈ సంచికను చదవండి మరియు మీ కుటుంబ సభ్యులలోని సోదరీసోదరులతో మరియు మీ ఇరుగు పొరుగువారితో కలిసి పంచుకోండి. ఈ న్యూస్‌లెటర్ అందుబాటులో లేని వారికి దీనిని అంద చేయండి.


అభివాదాలతో

సంపాదకవర్గం.

## చిత్తూరు

పూజ్య గురుదేవులు, సోదరులు అజయ్ భట్టర్ వెంటరాగా సెప్టెంబర్ 13వ తేదీ ఆదివారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ మరియు ఉత్తర కర్నాటకల గుండా వారు చేయబోయే పర్యటనకు చెన్నై నుండి రోడ్డు మార్గం ద్వారా ప్రారంభించారు.

చిత్తూరు ఆశ్రమంలో సుమారు 1000 మంది అభ్యాసీలు ఆయనకు స్వాగతం పలికారు. సుమారు మూడు గంటలు ప్రయాణం చేసి నప్పటికీ మాస్టర్ ఆనందంగా ఉల్లాసంగా ఉన్నారు. వారు వచ్చిన కొద్దిసేపటిలోనే కురిసిన చిరుజల్లు ఆశ్రమంలో నెలకొని ఉన్న ప్రశాంతతను అధికం చేసినట్లయింది. మాస్టర్ తన కాటేజీ బయట సాయంత్రం 5 గంటలకు సత్సంగం నిర్వహించారు. మరుసటి రోజు ఉదయం 7.30 ని॥లకు, 11.30 ని॥లకు మరియు సాయంత్రం 5 గం॥లకు మూడు సత్సంగములను నిర్వహించ వలసినదిగా సూచించారు. ఈ పర్యటనలో అన్ని ప్రాంతాలలో రోజువారీ సత్సంగములు ఈ విధంగానే జరిగినవి.








సెప్టెంబర్ 14వ తేదీ ఉదయం మాస్టర్ అక్కడ ఉన్న వారిని ఇష్టాగోష్ఠి సంభాషణలతో ఆహ్లాదపరిచారు. వారిలా అన్నారు. "ఆధ్యాత్మికతలో భవిష్యత్తు అనేది లేదు. మనం ఎలా ఉండాలో అలా కోరుకోవడం ద్వారా మన భవిష్యత్తును రూపొందించుకుంటాము... సాధ్యత పరిమితిగా ఉన్న స్థూలస్థాయి వద్ద పురోగతికై ప్రజలు ప్రయత్నించడం ఒక విషాదకరం. ఆధ్యాత్మికస్థాయి వద్ద అవకాశాలు అనంతం... మనం విషయాలను సక్రమంగా అవగాహన చేసుకోవాలి. ధ్యానం మనలో క్రమశిక్షణను తీసుకువస్తుంది. నిర్మలీకరణ మనలను సంసిద్ధం చేస్తుంది. ఆధ్యాత్మిక ప్రగతికై ప్రాణాహుతి మనకు సహాయపడుతుంది. ప్రశిక్షకులు వీటన్నింటి గూర్చి తరచూ మాట్లాడుతూ ఉండాలి...






ఆ రోజు రాత్రి మాస్టర్ కాటేజీ బయట నిశ్శబ్దతతో ఎదురుచూస్తున్న వారికి అంతులేని హర్షాన్ని కలిగిస్తూ రాత్రి 8.45 ని॥లకి భోజనానంతరం బయటికి వచ్చారు. అప్పుడు వారు భవిష్యత్తులోనికి వెళ్ళడానికి ఆత్మావలోకనం చేసుకొనుట మరియు మనకై మనం యుక్తమైన వారిగా ఉండవలసిన ఆవశ్యకత గూర్చి సుమారు అరగంటసేపు మాట్లాడారు. (http://www.sahajmarg.org/literature/online/speeches/reappraise-yourself) సెప్టెంబర్ 15వ తేదీ ఉదయం పూజ్య గురుదేవులు 7.30 ని॥లకు కడపకు ప్రయాణమైనారు.

పూజ్య గురుదేవులు మధ్యాహ్నానికల్లా కడప ఆశ్రమానికి చేరుకోగానే అక్కడ అత్యుత్సాహంతో కూడిన సుమారు 1500 అభ్యాసీలు వారికి ప్రేమపూర్వకమైన స్వాగతం పలికారు. ఆశ్రమ ప్రాంగణంలో (మూడు ఎకరాల ముప్పై సెంట్లు) సుమారు 1000 అభ్యాసీలు కూర్చునే వీలుగల నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరం చక్కగా అలంకరించబడి అందంగా నిలుచుని ఉంది. మాస్టర్ రాగానే ధ్యానమందిరాన్ని ప్రారంభించి సాయంత్రం 4.30 ని॥లకు సత్సంగమును నిర్వహించారు. అప్పుడు కొందరు అభ్యాసీలు తమ పిల్లలకు నామకరణము చేయవలెనంటూ మాస్టర్‌ను కోరగా అందుకాయన తమ కులం పేరును చేర్చబోమని వారు హామీ ఇస్తేనే తాను పేరు పెడతాను అని అన్నారు.

సెప్టెంబర్ 16వ తేదీన మాస్టర్, చిన్న సెంటర్ అయినపప్పటికీ అక్కడ ప్రశంస నీయమైన పని చేసిన వాలంటీర్ల బృందాన్ని అభినందించి నంద్యాలకు బయలుదేరారు.

మాస్టర్ నంద్యాలకు విచ్చేయడం ఇదే మొదటిసారి. వారు అక్కడకు చేరుకోగానే రాష్ట్రం అనేక ప్రాంతాలనుండి వచ్చిన దాదాపు రెండువేల మంది అభ్యాసీలు వారికి స్వాగతం పలికారు.







నంద్యాల కర్నూలు

మాస్టర్‌గారి కాటేజ్ దారి పొడుగునా పూల మొక్కలు వరుసగా అందంగా అమర్చి ఉన్నాయి. మాస్టర్ మొదటిగా తన కాటేజ్‌ను ప్రారంభించి సమీపంలోని ధ్యాన మందిరానికి నడిచి వెళ్ళి దాన్ని ప్రారంభించడానికి రిబ్బన్ కత్తిరించారు. మరుసటిరోజు సెప్టెంబర్ 17న మాస్టర్, ఒక అభ్యాసీ కుటుంబం నిర్వహిస్తున్న విద్యాసంస్థ నొకదానిని సందర్శించారు. నంద్యాలనుండి దాదాపు తొంభై నిమిషాల ప్రయాణదూరంలోని కర్నూలు తర్వాత మజిలి.

గురువర్యులు కర్నూలుకు ఉదయం 11.20 ని॥లకు చేరుకున్నారు. అక్కడికి రాగానే వారు ధ్యానమందిరాన్ని ప్రారంభించి పూజ్య బాబూజీ మహారాజ్‌కు అంకితం ఇచ్చారు. తదుపరి నిర్వహించిన సత్సంగములో సుమారు 1500 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. అప్పుడు ధ్యాన మందిరం కట్టడంలో భాగమైన తన కాటేజ్‌ను వారు ప్రారంభించారు. వారు కాటేజ్‌కు వెళుతూ ఉండగా ఆశ్రమం చాలా బాగుందని ఎవరో వ్యాఖ్యానించారు. అందుకు మాస్టర్ తన ఆశ్రమాలన్నీ బాగుంటాయని ఆయన స్పందించారు. మంచి ఆశ్రమాలను ఎవరైనా నిర్మించగలరు కాని మంచి అభ్యాసీలను ఇంకా అధికంగా చూడాలని కోరుకుంటున్నట్లు వారన్నారు.

మాస్టర్ సాయంత్రం కాటేజ్ బయటకు వచ్చి కూర్చొని అభ్యాసీలతో సంభాషణలు జరిపారు.

- తన వయసులోని వారికి చిన్న పిల్లలవలే విశ్రాంతి అవసరమని వారన్నారు. మహాభారతంలోని ధృతరాష్ట్రుని మాటలను నిర్దేశిస్తూ, మనం కోరుకున్నపుడు నిద్రరాదని, అది వచ్చినప్పుడు మనం నిద్రపోవాలని మాస్టర్ చెప్పారు.
- 5000 మంది అభ్యాసీల సమూహాన్ని కలుషితం చేయడానికి 50 మంది చెడు ప్రవర్తన కలిగిన అభ్యాసీలు సరిపోతారు. అధిక మోతాదులోని పాలను కొన్ని చుక్కల విషంతో కలిపే ఉదాహరణను వారు ఉదహరించారు.
- అభ్యాసీల పిల్లలు 16 సం॥ల వయస్సు లోని వారు సాధన ప్రారంభించవచ్చునా అని ఒక అభ్యాసీ స్పష్టీకరణకై అడుగగా, సరైన సమయం 18 సం॥ల వయస్సు వచ్చేంతవరకు మనం వేచి ఉండాలి అని అన్నారు. వారు ఒక ఉదాహరణను చెబుతూ, ఆనందంగా ఉన్న పెళ్ళైన జంటను చూసి, పన్నెండేళ్ళ వయస్సు లోని వారు తామూ సంతోషంగా ఉండడానికి వెంటనే పెళ్ళి చేసుకోవాలని కోరుకుంటే, అందుకు అనుమతి ఇవ్వబడదు. ప్రతీదానికీ ఒక సరైన సమయం ఉంటుంది.

18వ తేదీ ఉదయం 7.30 ని॥లకు మాస్టర్ సత్సంగము నిర్వహించి గద్వాల్ మీదుగా కర్ణాటకలోని రాయచూర్‌కు ఉదయం 9 గంటలకు బయలుదేరారు. గద్వాల్ పట్టణం మీదుగా మాస్టర్ వెళ్తూ, వారి క్షణకాల దర్శనానికై అక్కడ వేచి ఉన్న అభ్యాసీలకు హర్షాన్ని కలిగిస్తూ అక్కడ కొద్దిసేపు ఆగారు. పూజ్య గురువర్యులు దాదాపు రెండున్నర గంటలు ప్రయాణం చేసి రాయచూర్ చేరుకున్నారు. అప్పటికే ఇరుకుగా ఉన్న ఆ రోడ్డు గత రెండు వారాలుగా కురిసిన వర్షం కారణంగా ప్రయాణంలోని ఆఖరి గంట సమయం గతుకులతో, కుదుపులతో కూడి ఉంది.

మిషన్ తొలి ఆశ్రమాలలో ఒకటిగానున్న రాయచూరు ఆశ్రమం 1970లో పూజ్య బాబూజీ మహారాజ్ గారిచే ప్రారంభించబడింది. పూజ్య గురువర్యులు 22 సం॥ల తర్వాత ఈ ఆశ్రమానికి విచ్చేసారు. కర్ణాటక నుండి అన్ని సెంటర్ల అభ్యాసీలు సుమారు 1300 మంది మాస్టర్‌గారు అక్కడికి చేరుకో గానే వారికి స్వాగతం పలికారు. ధ్యాన మందిరంలో భాగమైన వారి కాటేజీని ప్రారంభించారు.

సెప్టెంబర్ 19వ తేదీ ఉదయం సత్సంగము తదుపరి, బ్రేక్‌ఫాస్ట్ అనంతరం, గురువర్యులు 250 కి.మీ. దూరంలోని హైదరాబాద్‌కు ఉదయం 7.45 ని॥లకు బయలుదేరారు. 100 కి.మీ. ప్రయాణం అనంతరం, మహబూబ్‌నగర్‌లోని ఒక అతిథిగృహంలో కాసేపు విశ్రమించడం కోసం ఆగారు. వారు ఆగిన భవనం వెలుపల దాదాపు 100 మంది అభ్యాసీలు వారి కొరకు ఎదురుచూస్తూ ఉండడం కారణంతో అది విశ్రాంతి కానేకాదు అని చెప్పవచ్చు. తన కొరకు వేచి ఉన్న అభ్యాసీలను చూసుకోవడం నా బాధ్యత అని మాస్టరన్నారు. వారు బయటకు వచ్చి, సిట్టింగిచ్చి, స్థానిక ప్రశిక్షకుని నుండి సెంటర్ గూర్చి అడిగి తెలుసుకొని అతని భుజం తట్టి తన హర్షాన్ని వ్యక్తపరిచారు. ఆ వెంటనే మాస్టర్ తన ప్రయాణాన్ని కొనసాగించారు. మధ్యాహ్న భోజనానికి ఒకచోట ఆగిన అనంతరం తూముకుంటకు ప్రయాణాన్ని కొనసాగించి గురువర్యులు సాయంత్రం 4.20 ని॥లకు దాదాపు 8 గంటలు రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసి జోనల్ ఆశ్రమమునకు చేరుకున్నారు. ప్రధాన ద్వారం నుండి వారి కాటేజ్ వరకు ఉన్న దారిలో నిశ్శబ్దంగా వేచి ఉన్న అభ్యాసీలు మాస్టర్‌కు ప్రేమపూర్వకమైన స్వాగతం పలికారు. మాస్టర్ చెన్నై నుండి పూర్తిగా రోడ్డు మార్గం ద్వారా చేసిన ప్రయాణం తో అలిసి ఉన్నప్పటికీ సంతోషంగా కనిపించారు.

20వ తేదీ ఆదివారం పూజ్య గురుదేవులు 7.10 ని॥ల కల్లా ధ్యానమందిరంలో ఉన్నారు. 6000 మందికి సరిపడా విశాలత కలిగిన ధ్యానమందిరం పూర్తిగా నిండి ఉండడాన్ని మాస్టర్ ఆహ్లాదంగా తిలకించారు. ప్రాంగణం అంతా భండారా వంటి వాతావరణము నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇరుగు పొరుగు రాష్ట్రాల నుండి కూడా ప్రజలు వచ్చారు. చాలామంది వసతి కొరకై ప్రాంగణంలోనే ఒక్కొక్కటి 800 మందికి సరిపడే 5 పెద్ద టెంట్లను వేసారు.

రాయచూర్ మహబూబ్‌నగర్










ప్రాంగణంలో పిల్లలతో కలిపి దాదాపు 7000 మంది ఉంటారని అంచనా వేయడమైంది.

సెప్టెంబర్ 21వ తేదీ ఉదయం 7.30 ని॥లకు సో॥అజయ్ సత్సంగము ను నిర్వహించారు. ప్రియతమ మాస్టర్‌గారికి సమర్పణగా ప్రత్యేకంగా కూర్చిన నృత్య ప్రదర్శనను సోదరి సౌమ్య అభినయించారు. మాస్టర్ సాయంత్రం ధ్యాన మందిరానికి వచ్చి తల్లి యశోదకు తన ప్రియపుత్రుడు కృష్ణునిపై గల అంతులేని ప్రేమను వర్ణిస్తూ ఉన్న గంట నిడివి గల ఆ కార్యక్రమాన్ని తిలకించారు.

సెప్టెంబర్ 22న ఉదయం పూజ్య గురువర్యులు 7.30 ని॥లకు సత్సంగమును నిర్వహించారు. దీనితో జోనల్ ఆశ్రమంలోని కార్యక్రమాలు ఒక ముగింపుకు వచ్చాయి. మాస్టర్ బ్రేక్‌ఫాస్ట్ తీసుకొని కాసేపు విశ్రమించారు. 10.30 ని॥లకు బయలుదేరే సమయం అయ్యింది. మాస్టర్‌గారి కారు బయలుదేరినపుడు అభ్యాసీలు దారిపొడుగునా వరుసలో క్రమశిక్షణా రీతిగా తమ ప్రేమపూర్వక కృతజ్ఞతను వ్యక్తపరిచారు. విమానాశ్రయానికి 30 కి.మీ. దూరంలోని ఒక అభ్యాసీ ఇంట రాత్రి విశ్రాంతిగా గడిపారు. పూజ్య గురువర్యులు 23వ తేదీ ఉదయం కోల్‌కతా బయలుదేరి వెళ్ళారు.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరల ఆంధ్రప్రదేశ్ మీదుగా మన ప్రియతమ గురుదేవుల పది రోజుల దీర్ఘమయిన రోడ్డు ప్రయాణం ఆ విధంగా జరిగింది. కరుణ, ప్రేమ, నిబద్ధతల వంటి సహజ లక్షణాలతో వేగవంతమైన వారి పర్యటనలో మిగతా కార్యాలను నిర్వర్తిస్తూ పది మంది ప్రశిక్షకులను తయారుచేసారు. నంద్యాలలో పది సం॥ల వయస్సుగల ఒక పిల్లవాడు ఎంతో ప్రేమతో, మొదటిసారిగా మీరు ఇక్కడికి వచ్చారు కాబట్టి ఇంకోరోజు ఉండవచ్చును కదా, అని అడుగగా మాస్టర్ ఆ పిల్లవాడికి ఒక ప్రశ్న యిచ్చారు. అదేమిటంటే – వృద్ధులకు స్వల్పంగా ఉండేది, పిన్నలకు అధికంగా ఉండేది ఏమిటి? అందుకు ఆ పిల్లవాడు సమాధానాలు ఎన్నింటినో చెప్పేడు. చివరకు మాస్టర్ వృద్ధులకు స్వల్పంగా ఉండేది, పిన్నలకు అధికంగా ఉండేది “కాలం” అని చెప్పారు. నీవు చిన్నవాడివి, నీ వద్ద చాలా సమయం ఉంది, నేను వృద్ధుడను, నాకున్న స్వల్ప సమయంలో నేను చేయవలసిన పని చాలా ఉంది, అందుకే నేను తప్పనిసరిగా కర్నూలు వెళ్ళాలి అని అన్నారు. చెప్పడం అనవసరం అయినప్పటికీ వారి ప్రయాణం అంతటా అత్యావశ్యకమైన ఈ భావన ప్రస్ఫుటంగా కనిపించింది.

## కోల్‌కత

మాస్టర్ ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో రోడ్డు మార్గం ద్వారా నిరంతర ప్రయాణం చేసిన తరువాత 23వ తేదీన ఇక్కడకు రాగానే తిన్నగా ఆశ్రమానికి వెళ్ళి, ఆ రోజు మిగతా సమయాన్ని విశ్రాంతిగా గడిపారు. మాస్టర్ 24 సాయంత్రం, 25 ఉదయం, సాయంత్రం సత్సంగం నిర్వహించారు. 26వ తేదీ సత్సంగం అనంతరం సుమారు 40 మంది పాల్గొంటున్న, భారతదేశంలో నిర్వహించనున్న మొదటి స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిజ్ఞాస అనే స్ఫూర్తి, అన్వేషించుట మరియు విజ్ఞతను పొందుటను వృద్ధి చేసుకోవలసిందిగా వారు కోరారు. కేవలం మేధస్సుతో కాకుండా హృదయంతో శ్రద్ధ చూపాలని అన్నారు. (http://www.sahajmarg.org/literature/online/speeches/the-spirit-of-inquiry) సోదరులు బాలసుబ్రహ్మణ్యం “సహజమార్గ నియమాలు” పై మాట్లాడుతూ నేర్చుకోవడం, విజ్ఞత మరియు గురువుని పొందివుండుట గూర్చి వేదాలు ఏమి చెబుతున్నాయో వాటిని గూర్చి విస్తృతంగా ఉదహరించారు.




కోల్‌కత



ఖరగ్‌పూర్

## ఖరగ్‌పూర్

మాస్టర్ సో॥ అజయ్‌భట్టర్ ఇంటికి 26 సాయంత్రం వెళ్ళి, అక్కడనుండి ఖరగ్‌పూర్ క్రెస్ట్‌కి మర్నాడు ఉదయం బయలుదేరి అక్కడకు ఉదయం సుమారు 11 గంటలకు చేరుకున్నారు. కొద్దిసేపు విశ్రాంతి అనంతరం క్యాంపస్ అంతా తిరిగి చూశారు. ధ్యానమందిరాన్ని, లైబ్రరీ, డైరెక్టర్ల నివాస గృహాలు మరియు ఆఫీస్ మరియు ఫ్యాకల్టీ గదులతో ఉన్న బ్లాకును సందర్శించారు. పని యొక్క నాణ్యత యెడల వారు సంతోషంగా ఉండడం, చూసేవారికి కనిపిస్తూ ఉంది. వారు వంట గదిని ప్రారంభించి, కేంటీన్‌ను సందర్శించి చివరకు అత్యాధునిక సౌకర్యాలతో కూడియున్న పరికరాలతో గల తరగతి గదిని చేరుకున్నారు. అక్కడ కొంచెంసేపు కూర్చొని మాట్లాడుతూ “అత్యధికమైన ఫలితం కోసం శక్తిని స్వల్పంగా ఉపయోగించుటయే ప్రావీణ్యత. భగవంతుడు అంటే నిర్వచనం – శూన్యాన్ని స్వీకరించి, అనంతమైన ఉత్పాదన నివ్వడం. మనంకూడ ఆ విధంగా తయారవ్వడానికి ప్రయత్నించాలి” అని అన్నారు.

స్కాలర్‌షిప్ కార్యక్రమం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు నిరంతరంగా ప్రణాళికలతో సాగింది. మిషన్ నందు సేవ, దశ నియమములు మరియు సౌశీల్య నిర్మాణము, ఓర్పు మరియు జాలి, ప్రసాదమూ మరియు మిషన్ చిహ్నమూ, ముగ్గురు మాస్టర్లు, సహజమార్గ మూలాలు, నైతికత, ప్రవర్తనా నియమాలు, మార్పు, నిరంతర స్మరణ, SMSF, SMRT, SRCM మరియు SHPT, ఒక సెంటర్‌ను చురుకుగా ఎలా తయారుచెయ్యాలో, ఓపెన్‌హౌస్‌ను ఎలా నిర్వహించాలి వంటి విభిన్న అంశాలపై ప్రసంగాలు జరిగినవి.

ఒక సాయంత్రం అభ్యాసీలతో మాస్టర్ కూర్చొని ఉండగా “కోరికలను ఎలా తొలగించుకోవాలి అన్న ప్రశ్నకు స్పందిస్తూ చిన్నవాటితో ప్రారంభించి తరువాత





మాస్టర్‌గారి కాటేజీ | అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ | భోజన & వంటశాల | డార్మిటరీలు | మెడిటేషన్ హాల్

పెద్ద విషయాల వైపు మరలాలి" అని అన్నారు.

సెప్టెంబర్ 28వ తేదీన ధ్యానమందిరం వద్ద రిబ్బను కత్తిరించి లాంఛనంగా ఖరగ్‌పూర్ క్రెస్ట్‌ని ప్రారంభించారు. సత్సంగ్ అనంతరం ఈ క్రెస్ట్ యొక్క లక్ష్యాల గూర్చి మరియు ప్రత్యేకంగా భగవద్గీతపై ఒక కార్యక్రమం ఉండాలన్న తన కోరికను గూర్చి మాట్లాడారు. ప్రతీరోజూ మన మందరం భగవద్గీతలోని ఒక అధ్యాయాన్నైనా చదవాలని, అది ఏమి చెబుతుందో తెలుసుకునే జిజ్ఞాసను కలిగి ఉండి మరియు దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని వారు తన ఆశను వ్యక్త పరిచారు. ఈ క్రెస్ట్ బెంగుళూరుకన్నా భిన్నమైనదని, ఇది 'నైతికత, ప్రవర్తన'గల నియమాలపై అధికంగా దృష్టి సారిస్తుందని అన్నారు. (http://www.sahajmarg.org/literature/online/speeches/dare-to-think)


"అయితే, మీరు స్వయంగా విశ్వసించిన విధానము యొక్క ఈ పరీక్షలో మీరందరూ నిమగ్నులై ఉండడానికై నేను ఇష్టపడుతున్నాను అదే విధంగా అదేమైనప్పటికీ, అదెలా ఉన్నప్పటికీ దాని సత్యానికి మరియు దానిని చర్చించడానికి, దానిని గూర్చి ధైర్యంగా, నిస్సంకోచంగా మాట్లాడడానికి తయారవ్వడం ద్వారా ఈ సంస్థను దాని ఉనికిని పొందే అర్హతకు తయారుచేయండి. దీనిని అందుకొరకై నిర్మించడం జరిగింది. అందుకొరకై దీనిని తప్పక ఉపయోగించవలెను." (క్రెస్ట్ ఖరగ్‌పూర్)



తేమగా ఉన్న వాతావరణములో, ఎడతెరిపిలేని పనులతో ఉన్నప్పటికీ రెండు రోజులుగా మాస్టర్‌గారి సమక్షంలో ఉన్న స్కాలర్స్ అందరూ ఎంతో ఉత్తేజముగా ఉన్నారు. 30వ తేదీ సాయంత్రం వారు ఇచ్చిన ముగింపు సందేశంలో "... యోగికుండే లక్షణములు ఏమిటి? ప్రధానమైన విషయం పరిపూర్ణ సమతుల్యత. బాధలోను మరియు సంతోషంలోనూ ఏ మార్పూ లేకుండా, ఆరోగ్యం మరియు అనారోగ్యం లోనూ, అంతరంలోనూ, బాహ్యంలోనూ నీవు ఒకే విధంగా ఉండాలి – పరిపూర్ణ సమతుల్యం (సంతులనం)... ఈ అవకాశం ప్రతీ ఒక్కరికీ రాదని, అంతేకాక అవి మరల మరల రావనే విషయాన్ని మనమందరం గుర్తుంచుకోవాలి. ఇది మీకు రావడమనేది నా గురుదేవుల కృప అని భావిస్తున్నాను. మిమ్మల్ని ఇక్కడికి ఏదో తీసుకువచ్చింది. అది మిమ్మల్ని ఇక్కడ ఉంచడానికై, దానిని మీరు ప్రార్థించండి – అంటే నేర్చుకోవడాన్ని కొనసాగించడం, చేయడాన్ని కొనసాగించడం, సాధనను కొనసాగించడం అనే భావన దైవంపై ఆధారపడి లేదని, అది మీపై ఆధారపడి ఉందని గుర్తుంచుకోండి." (http://www.sahajmarg.org/literature/online/speeches/Only-Purpose-Of-Life)

మర్నాడు సుమారు ఉదయం ఆరు గంటలకు మాస్టర్ తన కాఫీ సేవించుటకై బయట కూర్చుని ఉన్నప్పుడు అక్కడ ఉన్న స్కాలర్లకు వేకువ ఝామున మాస్టర్‌తో గడపడం వేడుక చేసుకున్నట్లయింది. బ్రేక్‌ఫాస్ట్ అనంతరం కోల్‌కతకు బయలుదేరే ముందుగా ఒక అరగంటసేపు తన హాస్యోక్తులతో, కథలతో అభ్యాసీలను కట్టివేసారు. ఖరగ్‌పూర్‌లో వారి బస ఇంతటితో ముగిసింది.






## చెన్నై

మాస్టర్ 2వ తేదీ కోల్‌కత నుండి బయలుదేరి చెన్నై మనపాక్కం ఆశ్రమానికి 2 గంటలకల్లా చేరుకున్నారు. ఎన్నో ప్రాంతాలకు రోడ్డు మార్గం ద్వారా చేసిన దీర్ఘ ప్రయాణంతో మాస్టర్ అలసటగా కనిపించారు.

మాస్టర్ దీపావళి ముందువరకూ ఒక వారమంతా ప్రశాంతంగా గడిపారు. దీపావళి అక్టోబర్ 11వ తేదీ ఆదివారం అభ్యాసీలు క్రమక్రమంగా రాసాగారు. మాస్టర్ కార్యనిర్వాహక పనులతో తీరిక లేకుండా ఉన్నప్పటికీ బయట వేచి ఉన్న అభ్యాసీలను కలుసుకునే సమయానికి వీలు కలిగించుకున్నారు. శుక్రవారం అక్టోబర్ 16వ తేదీన మాస్టర్ బేకరీ విభాగాన్ని (రుచి బేకరి)ని ప్రారంభించారు. వారి దర్శనానికై వందలకొద్దీ అభ్యాసీలు ఇరుప్రక్కలా ఉండగా మాస్టర్ గోల్ఫ్‌కారుతో కిచెన్‌లోనికి వచ్చారు. తాజాగా బేక్ చేసిన కొన్నింటిని మాస్టర్ రుచి చూసారు. అమ్మకాలను లాంఛనంగా ప్రారంభించడానికై కొన్నింటిని వారు అమ్మారు.

అక్టోబర్ శనివారం 17వ తేదీ దీపావళి, దీపాల పండుగ. ఆ రోజు మాస్టర్ ఉదయాన్నే లేచి తయారై ఉన్నారు. అభ్యాసీలు మాస్టర్‌ను చూడాలని ఉదయం నుండే వేచియున్నారు. మాస్టర్ సహనంగా చాలామందిని పలకరించి, పండుగ శుభాకాంక్షలను అందచేసారు.

మాస్టర్ ఉదయం సత్సంగం అక్కడ ఉన్న 5000 మందికి పైగా అభ్యాసీలతో నిర్వహించారు. వారు కొన్ని కొత్త ప్రచురణలను విడుదల చేసారు. గుజరాత్ నుండి వచ్చిన అభ్యాసీలు ఈ సందర్భంగా 'గర్బా' నృత్యాన్ని ప్రదర్శించారు. అరగంటసేపు గల ఈ కార్యక్రమాన్ని మాస్టర్ తిలకించి వారి అభినయానికి కళాకారులను అభినందించారు. కాటేజ్ అంతా చేసిన దీపాలంకరణతో కాటేజ్ వింత అందాలను సంతరించుకుంది. అది వాస్తవానికి ఒక పండుగ వాతావరణము అయినప్పటికీ, అభ్యాసీలు అక్కడ ఉండి మాస్టర్ సన్నిధిలో లబ్ధిని పొందామన్న వారి సంతోషంచే, అది వాస్తవమనిపించింది

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమములు
నవంబర్ 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 6

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమములు (ఎటిపి)

*ఇక్కడ మనం కుతూహలాన్ని వృద్ధి చేయడానికి గాని, పెంపొందించడానికి గాని కాదు ఉన్నది. మనం ఉన్నది బాబూజీ చెప్పిన "జిజ్ఞాసను పెంచడానికి - జిజ్ఞాస అనే స్ఫూర్తి, అంటే చుట్టూ ఉండే వస్తువుల తత్వం తెలుసుకునే ప్రయత్నంచేయడం, వివిధరకాల జీవనవిధానాల వెనకున్న తత్వాలు తెలుసు కోవడం.*
*- పి. రాజగోపాలాచారి, కోల్‌కత, సెప్టెంబర్ 26, 2009*

సహజమార్గంలో నూతనంగా చేరదలచిన వారి కొరకై దేశమంతటా ఎన్నో ఓపెన్‌హౌస్‌లు శిక్షణా కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ప్రశిక్షకులు మరియు వృద్ధులు వారి విధానంతో మరియు SMRTI శిక్షణా పరికరాలతో, కొత్త అభ్యాసీల మనస్సులోని దురభిప్రాయాలను తొలగించి, లక్ష్యాన్ని చేరుకునేందుకై వారిని ప్రోత్సహించాలి.

SMRTI వారి స్థాయి-1, పరిచయాత్మక శిక్షణా కార్యక్రమము, సాధనకు సంబంధించిన ప్రాథమిక మరియు క్రమబద్ధమైన సమాచారాన్ని కొత్త అభ్యాసీలకు అందచేయు ధ్యేయాన్ని కలిగి ఉంది. సహజమార్గ సాధనలోని ప్రధాన అంశాలకు సంబంధించి మన మాస్టర్ల బోధనల నుండి, వివిధ మూలాల నుండి తీసుకున్న దృశ్య శ్రవణసమాచారము ఈ ప్రజంటేషన్‌లో ఉంటుంది. ఆగష్టు, సెప్టెంబరు మరియు అక్టోబరు మాసాలలో జరిగిన వివిధ శిక్షణా కార్యక్రమముల మరియు వర్క్‌షాప్‌లపై నివేదిక, దేశం నలుమూలలా మిషన్ కార్యక్రమాల స్థాయిని పూర్తిగా మనకు అందిస్తుంది.



పాల్గొనగా జోన్ SMRTI కో-ఆర్డినేటర్ సో॥ కే.నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సెప్టెంబర్ 19-21 వరకు మూడురోజుల ఎటిపి కార్యక్రమాన్ని 50 మంది అభ్యాసీలతో మధ్యప్రదేశ్, గ్వాలియర్ సెంటర్‌వారు నిర్వహించారు. మధ్యప్రదేశ్‌లోని భిన్న కేంద్రాల నుండి వచ్చిన అధ్యాపకులు, శిక్షణ ఉద్దేశం, ఆధ్యాత్మికత ఆవశ్యకత, స్వచ్ఛందసేవ మరియు మాస్టర్‌పై ప్రేమ వంటి విభిన్న అంశాలపై ప్రసంగించారు. "To be like Master" మరియు "Awaken Now" రెండు డివిడిలను వారికి చూపారు. చివరగా అభ్యాసీలు తమ ఆధ్యాత్మిక యాత్రను నిష్కపటంగా కొనసాగిస్తా మని వాగ్దానం చేశారు.

అక్టోబర్ 11వ తేది ఆదివారం ఈ మధ్యకాలంలో చేరిన 50 మంది అభ్యాసీలతో మలయాళంలో ఒక శిక్షణా కార్యక్రమం కేరళలోని అలువా జోనల్ ఆశ్రమంలో జరిగింది. సహజమార్గ సాధనకు సంబంధించిన అంశాలపై ప్రజంటేషన్స్ ఇచ్చారు. స్పష్టత కొరకై నిర్వహించిన భిన్న సమావేశాలలో పాల్గొన్న వారందరూ ఎంతో ఉత్సాహాన్ని చూపారు. ధ్యానం మరియు నిర్మలీకరణ, స్మరణ మరియు ఆలోచన, మాస్టర్ మరియు భగవంతుడు మధ్య



చిత్తాపూర్



సేడం



గ్వాలియర్

కన్నడంలో, మొదట ఎటిపిని సెప్టెంబర్ 6వ తేదీన బెంగుళూరునుండి వచ్చిన సో॥ విశ్వనాథ్, సోదరి విజయలక్ష్మిలు కర్ణాటకలోని ముల్‌బగాల్‌లో నిర్వహించారు. సమీప సెంటర్లైన మలుర్, కోలర్ మరియు కె.జి.ఎఫ్. నుండి వచ్చిన అభ్యాసీలతో కలిపి 50 మంది అభ్యాసీలు ఇందు ఉన్నారు. పాల్గొన్న వారిలో అధికశాతం ఎంతో ఉత్సాహపూరితమైన కలివిడితో ఈ కార్యక్రమాన్ని చక్కగా స్వీకరించారు.

సెప్టెంబర్ 13 వ తేదీన ఒరిస్సా, రూర్కేలా సెంటర్‌వారు 22 మంది అభ్యాసీలు పాల్గొనగా ఒక ఎటిపిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆఖరున నిర్వహించిన ప్రశ్న-జవాబు, సాధన ఎడల వారికి గల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి దోహదకారి అయ్యింది.

అక్టోబర్ 11వ తేదీన, ఉత్తర కర్ణాటక, గుల్బర్గా జిల్లా, చిత్తాపూర్ సెంటర్ నుండి 20 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరుకాగా, సో॥ ప్రహ్లద్ పక్‌నీకర్ మరియు సో॥ నిజలింగప్పలు కన్నడ అనువాదాన్ని ఉపయోగిస్తూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యాసీలందరూ చురుకుగా పాల్గొని, వక్తలు అడిగే ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చారు.

ఆగష్టు 30వ తేదీన గుల్బర్గా జిల్లా, సేడం సెంటర్‌లోని 30 మంది అభ్యాసీలు కార్యక్రమా నికి హాజరయ్యారు. సో॥ నిజలింగప్ప ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. అభ్యాసీలు అందరూ ఏకాగ్రతతో వింటూ తమ జాగరూకతను అంచనా వేయుటకై ఎప్పటికప్పుడు వక్త అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వగా, అనేకమైన విషయాలు స్పష్టపరచబడ్డాయి.

సెప్టెంబర్ 6వ తేదీ కాకినాడలో ఎటిపి నిర్వహించడమైనది. ఈ జోన్‌లో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం ఇదే ప్రథమం. 20 మంది అభ్యాసీలు

భేదమేమిటి? అనే కొన్ని ప్రశ్నలను పాల్గొన్నవారు అడిగారు. సౌశీల్య నిర్మాణం మరియు అది మనందరి వ్యక్తిగత బాధ్యత ఎందుకు అయ్యింది అని మాస్టర్ ఈ మధ్యన విస్పష్టీకరిస్తున్న విషయాలను వివరించారు.

అన్ని సెంటర్లలోని వారు ఈ శిక్షణా కార్యక్రమములు నాణ్యత కలిగి సహజ మార్గ సాధనకు సంబంధించిన విషయాలలో ఎటువంటి సందేహాలు లేకుండా చేశాయని భావించారు. ఇది కొత్త అభ్యాసీల కొరకై ఉద్దేశించిన దైనప్పటికీ, ఇప్పటికే కొంత కాలం నుండి సాధన చేయువారికి కూడా ఇది ఎంతగానో ప్రయోజనకారి అయ్యింది. సాధన పట్ల మన అవగాహనను నూతనత్వముతో, మెరుగుపరుచుకునేందుకై ప్రాథమికాంశాలను మరల నేర్చుకోవలసిన ఆవశ్యకత మనకు ఎంతైనా వుంది.



శ్రీ రామ చంద్ర మిషన్®

# ఎఖోస్ ఇండియా

జోనల్ కార్యక్రమములు

నవంబర్ 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 6


## హెచ్‌పిసి మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, పూనె

పూనె జిల్లా, పింప్లి, చించ్‌వాడ్‌లోని అభ్యాసీలు, నిగ్‌డిలో సెప్టెంబర్ 28వ తేదీన హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఉద్యోగస్థులకు ఒక శిక్షణా కార్యక్రమాన్ని జరిపారు. సో॥ సక్సేనా 'సమతుల్యమైన జీవనాన్ని ఎలా గడపాలి' అనే అంశంపై మాట్లాడారు. పాల్గొన్న 50 మందికి సహజమార్గ సాధనను వివరించడమే కాక వారి సందేహాలకు సమాధానాలను ఇచ్చారు.

## స్టడీగ్రూప్, ఇండోర్, ఎం.పి.



బాబూజీ మహరాజ్‌గారి "మెసేజస్ ఫ్రమ్ యూనివర్సల్" (Messages from Universal) పుస్తకంపై సామూహిక పఠనను ఇండోర్ సెంటర్‌వారు సెప్టెంబర్ 13వ తేదీన నిర్వహించగా దాదాపు 35 మంది అభ్యాసీలు దీనిలో పాల్గొన్నారు. సో॥ తన్వర్, పూజ్య బాబూజీ మహరాజ్‌గారి సందేశాల నుండి తాను నేర్చుకున్న విషయ పరిజ్ఞానాన్ని అందరితో పంచుకున్నారు. శరణాగతి అనేది మనం బాహ్యంగా చేసేది కాదని లేదా బాహ్యపరంగా ఒక రకంగా విధేయత చూపడం కాకుండా అది సంకల్ప చర్య అని అభ్యాసీలకు స్పష్టమైన అవగాహన ఏర్పడింది. మాస్టర్ ద్వారా ఇవ్వబడిన అంతర్గత పురోభివృద్ధితో ప్రతీ అభ్యాసీ సామరస్యంతో సౌశీల్యమును అభివృద్ధి చేసుకోవాలనేది సందేశంలో స్పష్టీకరించారు.

## సరైగ్రాం మరియు వింధ్యానగర్, ఎం.పి.

సెప్టెంబర్ 11వ తేదీన జబల్‌పూర్ నుండి వచ్చిన అధ్యాపక బృందంచే **సరైగ్రాం** నందు జరిగిన కార్యక్రమంలో 30 అభ్యాసీలు పాల్గొన్నారు. సహజ మార్గ సాధన యొక్క ముఖ్యాంశాలను దృశ్య శ్రవణపరికరాలతో వివరించడం జరిగింది. సోదరి సునీతా శుక్లా ధ్యానం మరియు సహజమార్గ దశ నియమాలను విపులీకరించగా, సోదరి అర్చన కేస్‌కర్ ప్రార్థన మరియు డైరీ వ్రాయుట, సోదరి కృష్ణ పండ్యా నిరంతర స్మరణ మరియు నిర్మలీకరణ అంశాలపై మాట్లాడారు. తదుపరి సో॥ ఆర్.కే. వ్యాస్‌తో ఒక ప్రశ్న-జవాబు సదస్సు జరిగింది.

**వింధ్యానగర్‌**లో "సహజమార్గం-ఒక పునరావలోకనం" శీర్షికపై జరిగిన సదస్సులో సుమారు 50 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సో॥ నాయక్‌జీ నేతృత్వంలో శిక్షణనొందిన పిల్లలు మనస్సుకు హత్తుకునే విధంగా విలువలపై ఆధారపడి ఉన్న ఒక కార్యక్రమాన్ని చూపారు. అధ్యాపక బృందం తాము బోధించడానికి వచ్చినప్పటికీ, తామే నేర్చుకున్నామని, ఇంకా ఎక్కువ అనుభూతిని ఆశీస్సులను పొందామని తమ భావనను వారు వ్యక్తపరచారు.



## ఉత్తర మహారాష్ట్ర పర్యటన

డా॥ వైద్య, సో॥ టిల్లు మరియు సో॥ గిరీష్ కొందరు అభ్యాసీలు వెంటరాగా ఉత్తర మహారాష్ట్రలోని కొన్ని సెంటర్లతో పాటు గుజరాత్ సరిహద్దులోని కొన్ని సెంటర్లకు సెప్టెంబర్ 19 మరియు 20 తేదీలలో పర్యటించారు. వారు సత్సంగములు నిర్వహించి, స్థానిక బృందాలను కలిసి శిక్షణా కార్యక్రమము లను ఏర్పాటుచేసి, మరియు సందేహాలను, ప్రశ్నలను నివృత్తి చేయుటకై చర్చలను నిర్వహించారు.

ఈ బృందం నదుర్‌బార్, జల్‌గావ్, భూసవాల్‌లకు వెళ్ళారు. ప్రయాణం అంతటా వారు నిరంతర స్మరణలో ఉన్నారు. వారి హృదయాలు మాస్టర్ యెడల ప్రేమ మరియు కృతజ్ఞతతో నిండిఉన్నాయి. ఈ సందర్శన ఆ కేంద్రాల లోని అభ్యాసీల నడుమ ఎంతో ఆనందపూరిత వాతావరణాన్ని సృష్టించినది.

## కర్ణాటక, భద్రావతి ఆశ్రమము ప్రథమ వార్షికోత్సవము



షిమోగా జిల్లా, భద్రావతిలోని మిషన్ ప్రథమ వార్షికోత్సవం అక్టోబర్ 11వ తేదీ. ఈ కేంద్రం ఒక సంవత్సరం క్రితం కొద్దిమంది అభ్యాసీలతో ప్రారంభమై 40 మంది అభ్యాసీ లకు పైగా సంఖ్యకు పెరిగింది. ఈ పురోగతికి స్థానిక అభ్యాసీల ఉత్సాహము, ఇతర ప్రాంతాల ప్రశిక్షకుల సందర్శనలు మరియు ముఖ్యంగా మాస్టర్‌గారి ఆశీస్సులే కారణం.

సత్సంగం అనంతరం సో॥ సి.ఆర్.ఎన్. మూర్తి, సో॥ బి.ఎస్.రావ్ మరియు ZIC సో॥ షరత్ హెగ్డేలు తమపై తాము పనిచేస్తూ పద్ధతి నుండి లబ్ధిని పొందాలని తమ ప్రసంగాల ద్వారా అభ్యాసీలను ప్రేరేపించారు. స్థానిక అభ్యాసీలు తమ అనుభవాల గూర్చి మాట్లాడారు. సాధనలోని విభిన్న అంశాల స్పష్టీకరణకై ఒక సదస్సును ఏర్పాటుచేశారు. పిల్లలు దశనియమాలపై ఒక సంగ్రహ రూపాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకను నిర్వహించిన భద్రావతి అభ్యాసీలు భవిష్యత్తులో మిషన్ కొరకై తమ వంతుగా తాము చేయగలిగిన దానిని ఆలోచించుకుని ఉత్తేజితులయ్యారు.

## VBSE వర్క్‌షాప్, జైపూర్

2009 ఆగష్టు, 23వ తేదీన జైపూర్ ఆశ్రమము నందు ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించగా 100 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. SMRTI వారు తాము రూపొందించిన పిల్లల ప్రాథమిక విద్య పాఠ్యాంశములోని ఉదాహరణలను ప్రజంటేషన్‌లో చూపారు. శుభ్రత, నిజాయితీ, నిజాన్నే మాట్లాడడం, క్రమ శిక్షణ, నిరాడంబర జీవనంపై విశ్వాసం మరియు ఉన్నతమైన ఆలోచనలు, సమయ నియంత్రణ మొదలైన అంశాలను అధ్యాపకులు ఫోటోలు, స్లైడ్ షోల ద్వారా ఎంతో చక్కగా వివరించారు.



శ్రీ రామ చంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
జోనల్ కార్యక్రమములు
నవంబర్ 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 6

## VBSE శిక్షణ- ఎర్నాకులమ్, కేరళ



పిల్లలు రేపటి ప్రపంచ పౌరులు. కావున వారికి మనం అందించే విలువలపై ఎంతో ఆధారపడి వుంది. ఎర్నాకులమ్ సెంటర్‌లో సెప్టెంబర్ 27న VBSE మీద శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని SMRTI జోనల్ కో-ఆర్డినేటర్ సో॥ ఎ. మాధవన్ సమర్పించి, సమన్వయపరిచారు. దీనిలో 71 మంది అభ్యాసీలు మరియు 13 మంది పిల్లలు పాల్గొన్నారు. ముఖాముఖీగా జరిగిన చర్చలో పిల్లలు చాలా ఆనందంగా పాలుపంచు కున్నారు. పిల్లలు మిషన్ ప్రార్థనను చెప్పి కళ్ళు మూసుకుని కొన్ని నిమిషాలపాటు కూర్చున్నారు. విలువలతో కూడిన కథలను పిల్లలకు వివరంగా చెప్పి, వాటినుంచి పిల్లలు యేమి నేర్చుకున్నారో తిరిగి చెప్పమని కోరారు. నూతన రీతిలో పిల్లలు వ్యక్తపరిచిన అభిప్రాయాలు వినోదాన్ని కలిగించాయి.

పిల్లలకు VBSE తరగతులను ఎలా నిర్వహించాలో అన్న విషయమై వలంటీర్లకు శిక్షణఇచ్చారు. జ్ఞానాన్ని పొందడానికే కాకుండా, విజ్ఞతలో ఎదడగానికే ఈ VBSE తరగతులు. మిషన్ అభివృద్ధిలో తాము పాలుపంచు కునేట్లు చేయాలని పిల్లలు భావించారు.

## లక్నో ఆశ్రమంలో, చెట్లు నాటే కార్యక్రమం

ఈ వర్షాకాలంలో 1000 కన్నా ఎక్కువ చెట్లను లక్నో ఆశ్రమంలో నాటారు. మరో 200 పండ్ల చెట్లను నాటడానికి నిర్ణయించారు. లక్నో డెవలప్‌మెంట్ అథారిటీ (LDA) ఈ కార్యక్రమంలో పాలు పంచుకొని, మూడు వందల మొక్కలను ఇచ్చారు. సుభాష్ పబ్లిక్ స్కూల్ మరియు రాజ్ హన్స్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 250 మంది విద్యార్థులు ఆగష్టు 30న ఆశ్రమము నకు వచ్చి ఈ కార్యక్రమంలో తమ సహాయాన్ని అందించారు.

## టిప్‌టూర్, కర్నాటకలో ప్రాంతీయ సమావేశం

అక్టోబర్ 10, 11న టిప్‌టూర్ ఆశ్రమంలో జరిగిన రెండు రోజుల సమా వేశంలో ఏడు సెంటర్లనుంచి (హసన్, టామ్‌కుర్, మధుగిరి, సి.యన్. హళ్లీ, హులీయర్, చిక్కమగుళూర్ మరియు టిప్‌టూర్) 120 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సమావేశం ఉపన్యాస విషయం 'Reappraising One-self' (ఆత్మావలోకనం చేసుకోండి).

మాస్టర్ ఈమధ్య కాలంలో ఇచ్చిన ఉపన్యాసాలతో మొదటిరోజు గడిచింది. ప్రతి అభ్యాసీ నియతకాలంలో వారి గురించి వారు మూల్య నిర్ధారణచేసుకుంటూ వుండవలసిన అవసరం వుంది. సాయంత్రం సత్సంగ్ తరువాత చక్కటి VCD (See of Love) ఒకదానిని ప్రదర్శించారు. తరువాత



అభ్యాసీలు సహజమార్గంలో తమ అనుభవాలను వివరించారు.

రెండవరోజు 'సేవ యొక్క ప్రాముఖ్యత' అనే విషయంపై సమయం వినియోగించ బడింది. మరియు తమ సెంటర్లలో మంచి బృందాలను ఏర్పరచుకోవలసిన అవసరం గురించి ప్రతి సెంటర్లలో రాబోయే ఒక సంవత్సర కాలంలో మంచి కోర్ బృందాల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది. సాయంత్రం సత్సంగ్‌తో కార్యక్రమం ముగిసింది.

రెండు చక్కటి రోజులు ఆశ్రమంలో గడపడానికి పాల్గొన్నవారికి అవకాశం కలిగింది. తరచూ ఇటువంటి ప్రాంతీయ సమావేశాలు మరిన్ని జరగవలసిన అవసరం వుందని, దీనివల్ల తాము లక్ష్యం వైపు తమ దృష్టి కేంద్రీకరించడానికి అవకాశం కలుగు తుందని పాల్గొన్న వారు భావించారు.

## జీవితంలో ధ్యానం యొక్క ప్రాముఖ్యత, కాశీపూర్

'జీవితంలో ధ్యానం యొక్క ప్రాముఖ్యత' అనే అంశంమీద సెప్టెంబర్ 10న చంద్రావతి మహిళ కళాశాలలో జరిగిన గోష్టినందు సీనియర్ బి.ఇడి. పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థినులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

విషయాన్ని గురించి సో॥ డాక్టర్ ఆలోక్ టండన్ తన ప్రారంభోపన్యాసం లో సామాన్య ప్రజలు ధ్యానం గురించి ఏ విధంగా అర్థం చేసుకుంటారో, దానికి నిజమైన ధ్యానానికి గల తేడా గురించి వివరించారు. SRCM సెక్రటరీ, సో॥ ఆర్.పి. ఉమాశంకర్ ఆధ్యాత్మిక అభివృద్ధికి, భౌతిక విషయాల కొరకై చేయు ధ్యానానికి మధ్య తేడాను మెల్లగా వివరించి అందరిని ముగ్ధులను చేశారు.

విద్యార్థులను రోజులో నిజంగా వినియోగించే కాలం మరియు దుర్వినియోగం చేసే కాలం పై పునః పరిశీలన చేయమని కోరారు. ఒకరినొకరు నిందారోపణ చేసుకుంటూ గడుపుతున్న సమయాన్ని ధ్యానం చేసుకొని సద్వినియోగం చేసుకోవచ్చని హాస్యంతో కూడిన ఉదాహరణతో వివరించారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమం చాలా ఉత్సాహంగా జరిగింది. తరువాత బ్రదర్ ఆలోక్ సహజమార్గం గురించి కొద్దిగా వివరించారు. ఔత్సాహికులకు పుస్తకాలు మరియు పరిచయాత్మక పత్రాలను (Pamphlets) ఇచ్చి, ఈ పద్ధతిని గురించి వివరంగా తెలుసుకోవడానికి స్థానిక ప్రశిక్షకులను కలవమని వారిని ప్రోత్సహించారు.





## ఉన్నత స్థాయి యువత సమావేశం, బెంగుళూరు

### అక్టోబర్ 2 నుంచి 4 వరకు



సహజమార్గంలో చెప్పుకోదగ్గ సంవత్సరాలు సాధన చేసి తమలోని ఉత్సాహాన్ని నిలుపుకోడానికి మరింత ప్రేరణకోసం చూస్తున్న యువతకోసం ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. దక్షిణకర్ణాటక జోన్‌నుండి ఈ సమావేశానికి వేరు వేరు సెంటర్ల నుండి 20-35 సంవత్సరాల వయస్సు గలిగిన అభ్యాసీలను ప్రశిక్షకులు/సెంటర్ ఇన్‌ఛార్జిల ద్వారా గుర్తించారు. వీరిలో చాలామంది మిషన్‌లో మూడు సంవత్సరాల పైబడి సాధన చేస్తున్నారు.

ఉదయం గం.4-30 ని॥లకు ధ్యానంతో రోజు మొదలై, వ్యాయామం/యోగా మరియు సత్సంగ్ తరువాత లాంఛనప్రాయంగా సదస్సు మొదలైంది. ఉదయం రెండు లాంఛన ప్రాయమైన సదస్సుల తరువాత, ఆటలు, రెండు గంటల వలంటరీ పని జరిగాయి. ఈ సదస్సు మాస్టర్ మిషన్ మెథడ్‌లోని వివిధ విషయాల యొక్క నిగూఢ భావాన్ని సభ్యులకు అంతరంగ అవలోకనం చేసుకునేటట్లు చేసింది. సభ్యులకు ముఖాముఖీ చర్చలకు, వారి యొక్క అనుభవాలను, దృక్పథాలను తెలియచేయడానికి అవకాశం కల్పించారు. 'ఒక మాస్టర్, ఒక మిషన్ మరియు ఒక మెథడ్', 'యోగ్యత సంపాదించడానికి సేవ చేయి', 'విధేయత, ఆధ్యాత్మికతకు పునాది', 'అంతరంగ ప్రపంచాన్ని పరిశీలించడం', 'నైతికత లేని ఆధ్యాత్మికత ఒక మిథ్య' మరియు 'సహజ మార్గం మరియు రేపటి ప్రపంచం' అనే విషయాల మీద సదస్సు జరిగింది. పాల్గొన్న సభ్యుల మధ్య సోదరభావం, ప్రేమభావాలు బలపడినవనే భావన కలిగింది.

పాల్గొన్న సభ్యులు ఇటువంటి సదస్సులను తమ సెంటర్లలలో ప్రారంభించాలని భావించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పరచిన వారికి, పాల్గొన్న సభ్యుల మధ్య ఎటువంటి దాపరికం లేకుండా అభిప్రాయాలను వెలి బుచ్చడం జరిగి, తమలోనే సమాధానం కనుగొని ఆనందం వెలిబుచ్చారు.

## ఉత్తరాఖండ్ ప్రశిక్షకుల సమావేశం

సత్కోల్ ఆశ్రమంలో సెప్టెంబర్ 20, 21న ఏర్పాటుచేసిన సమావేశానికి 41 మంది ప్రశిక్షకులు హాజరైనారు. ఈ సమావేశ విషయం "నాణ్యతను, సంఖ్యను ఎలా సాధించాలి." (Achieving Quality and Numbers)

మొదటి రోజున ZIC సో॥చౌపాల్ కార్యక్రమాల వివరాలను ముందుంచారు. ప్రతి సెంటర్‌లో అభివృద్ధి చేయదగ్గ విషయాలను, మరియు ప్రతి సెంటర్ యొక్క రిపోర్ట్‌ను వివరించారు. ప్రశిక్షకుల రిపోర్ట్లనుంచి, మెంబర్‌షిప్ డేటాబేస్ నుంచి ఈ వివరాలను సేకరించారు. ఆశ్రమాల, మెడిటేషన్ హాళ్ళ పరిరక్షణకు, మరియు మాస్టర్ సెంటర్‌కు విచ్చేసినపుడు ఉపయోగించవలసిన ఒక ప్రామాణికమైన పద్ధతినిగూర్చి కూడా వివరించారు. ప్రశిక్షకులకు అందరి యొక్క ఎటిపి లెవల్ 1ను అందచేసారు.

సాయంత్రం సో॥ ఆలోక్ సెంటర్ యొక్క వివిధ రకాలైన కార్యక్రమాలను మరియు కాశీపూర్ సెంటర్‌లోని మెచ్చుకోదగ్గ పద్ధతులను ఉదాహరణల ద్వారా తెలియచేశారు. తరువాత ఫుల్ డే కార్యక్రమాలను, ఓపెన్ హౌస్‌లను నిర్వహించే విధానాన్ని వివరించారు. రెండవరోజు 'ఇంటర్నెట్ ద్వారా సమాచారాన్ని అందించడం' అన్న విషయంపై మిషన్ వెబ్‌సైట్‌లోని వివిధ



భాగాలను, ఉదాహరణలను ప్రత్యక్షంగా చూపారు. తరువాత సో॥ ఎ.పి. దొరై ఇచ్చిన రక్షణవిషయాల ప్రదర్శనను చూపి వాటి గురించి వివరించారు.

అభ్యాసీల నాణ్యతను, సంఖ్యను పెంచడం అన్న విషయమై ప్రదర్శన, సామూహిక చర్చ జరిగాయి. తిరుపూర్‌లో మాస్టర్ ప్రశిక్షకులకు ఇచ్చిన ఉపన్యాసంలోని ముఖ్యమైన విషయాలను తెలియజేశారు. తరువాత చిత్తూరు లో మాస్టరు ఇచ్చిన ఉపన్యాసంయొక్క హిందీ అనువాదాన్ని చదివి వినిపించారు.

ఎక్కువమంది అభ్యాసీలు మిషన్‌లో రావడానికి ప్రశిక్షకులు ఎక్కువ సమయం పనిచేయాలని, నాణ్యతను పెంచడానికి ప్రశిక్షకులు హృదయంతో పని చేయాలని చెబుతూ కార్యక్రమాన్ని ముగించారు. సాయంత్రం సత్సంగ్‌లో ఈ పరిస్థితులను అవలోకనం చేసుకోవడంతో విషయాలను నేర్చుకోదగిన ఈ సదస్సు ముగిసింది.

## జగ్గంపేటలో ఓపెన్‌హౌస్, ఎ.పి.



ఎ.పి. నార్త్‌జోన్, కోస్టల్ ప్రాంతానికి చెందిన కాకినాడ నుంచి 35 కి.మీ. దూరంలో జగ్గంపేట గ్రామం, ఐదు లక్షల మంది నివసిస్తున్న వ్యాపార కేంద్రమైన పట్నం. చిన్న తరహా పరిశ్రమలవంటి రైస్‌మిల్స్ మరియు రూఫింగ్ పైకప్పులను తయారుచేయు యూనిట్లు ఇక్కడ ప్రధానమైనవి.

2006లో కొంతమంది అభ్యాసీలతో ఈ చిన్న సెంటర్ తన కార్యక్రమాలను మొదలు పెట్టింది. సహజమార్గ పద్ధతిని, దానియొక్క సామాన్యమైన విధానానికి ఉత్తేజితులై క్రమం తప్పక సాధనను చేయు 40 మంది సంఖ్యకి ఈ సెంటర్ పెరిగింది. అక్కడి అభ్యాసీల కోరికపై సో॥ పి. సూర్యనారాయణ ఓపెన్‌హౌస్‌ను ఏర్పాటుచేయు కార్యాన్ని చేపట్టగా 2009 సెప్టెంబర్ 14వ తేదీన జరిగిన ఓపెన్‌హౌస్‌కు అన్ని వయస్సుల వారు దాదాపు 200 మంది హాజరయ్యారు.

భగవంతుడిని బాహ్యంగా చూడటం మతమని, భగవంతుడిని అంతరంగంలో చూడటం ఆధ్యాత్మికతని, ఆధ్యాత్మికత యొక్క అవసరం అన్న విషయాల మీద సదస్సు జరిగింది. ఆధ్యాత్మికత తప్పనిసరి అయిన విషయమని, ఇష్టాను సారమైన విషయం కాదంటూ, సహజమార్గ సాధన అన్ని పరిస్థితులలో మనిషిని సమైక్యతగా వుంచి, పరిపూర్ణతను ఇస్తుందని వివరిస్తూ సదస్సు ముగిసింది.

సో॥ యదుసూర్య, సోదరి కె. జ్యోతి పై అంశాలమీద మాట్లాడారు. సో॥ డి. భాస్కర్‌రావు, సో॥ వి. వెంకట్రావు సహజ మార్గ సాధన మొదలుపెట్టిన దగ్గరనుండి తమలో కలిగిన మార్పు గురించి మాట్లాడారు.

## కోయంబత్తూరు సెంటర్ - కొత్త విధానాలతో కూడిన ఫుల్ డే ప్రోగ్రాములు

కోయంబత్తూరు సెంటరువారు ప్రతివారం తాము జరుపుకునే ఫుల్‌డే ప్రోగ్రాంకు బదులుగా ప్రతినెల మొదటి ఆదివారం ఫుల్‌డే ప్రోగ్రాం జరిపే పాత పద్ధతినే మరల ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు.

ఈ రకంగా చేయడం వలన ప్రతివారం అంకిత భావంతో నున్న కొద్దిమంది అభ్యాసీలే కాకుండా ఎక్కువమంది అభ్యాసీలు పాల్గొనడానికి దోహదం చేస్తుంది. పాత, కొత్త అభ్యాసీలందరినీ ఆలోచింపచేసే విధంగా ఆసక్తికరమైన అంశాలను చేర్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు.

బాబూజీ మహరాజ్ రచించిన ఒక పుస్తకం తీసుకొని దానిలోని ఆణిముత్యాల లాంటి విషయాలను అవగాహన చేసుకొనే విధంగా కార్యక్రమాలను రూపొందించారు. ఈ విధంగా చేయడం వలన ఆధ్యాత్మిక పథంలో అందరి ప్రగతికి ఇది దోహదపడుతోంది.

ఈ క్రమంలో ఇప్పటివరకు "సహజ మార్గము దృష్ట్యా రాజయోగ ప్రభావము, దశ నియమాలపై వ్యాఖ్యానము, రియాల్టీ ఎట్ డాన్" అనే మూడు పుస్తకాలను పూర్తి చేయడం జరిగింది. రాబోయే మాసాలలో మిగిలిన పుస్తకాలను తీసుకుంటారు. ఈ కార్యక్రమం వాలంటీర్లకు, వక్తలకు, శిక్షకులకు మొదలైన వారికి ఎంతగానో ఉపయోగపడడమే కాకుండా అభ్యాసీలు బాబూజీగారు రచించిన పుస్తకాలను చదివేటట్లు ప్రేరేపించడం. మరొక ముఖ్యమైన కార్యక్రమం ఏమంటే సహజ మార్గముపై క్విజ్‌ను నిర్వహించగా సాధనపద్ధతినుండి మిషన్ చరిత్ర, మాస్టర్స్ జీవితం మొదలగు వాటి నుండి వేసిన ప్రశ్నలతో ఇది సాగింది.

"Whispers from the Brighter World"చదవడం వలన కలిగే లాభం అనే అంశం పైన ఒక సమావేశం జరిగింది.

సహజమార్గము ముఖ్యమైన ఉదాహరణలలో "మాస్టర్ కోరుకునేది సింహాలను కానీ గొఱ్ఱెలను కాదు" వంటి ఒక ముఖ్యమైన ఉదాహరణపై సామూహిక చర్చ జరిగింది. తదుపరి పై అంశం గూర్చి మాస్టర్ ఏం చెప్పారు అనే విషయాన్ని తెలుసుకోవడం కొరకు మాస్టర్‌గారి రచనలను చదివి వినిపించారు.

## ఉత్తర కర్ణాటక ఓపెన్‌హౌస్ సమావేశం

అక్టోబరు 1వ తేదీన బీదరు జిల్లా బసవ కళ్యాణ్‌లోని బసవేశ్వర్ ఇంగ్లీషు మీడియం స్కూలులో ఒక ఓపెన్‌హౌస్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి నిర్మలా శట్గర్‌తో సహా 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సో॥ శ్రీకాంత్ జోషి "మన జీవితంలో ఆధ్యాత్మికత యొక్క ఆవశ్యకతను గురించి హిందీలో మాట్లాడారు.

"మాస్టరు, మిషన్, పద్ధతి" గురించి సో॥ మల్లిఖార్జున్ ఉప్పిన్ మాట్లాడారు. ఈ ఉపన్యాసాలకు అందరూ చక్కగా స్పందించారు. తదుపరి కరపత్రాలను శ్రోతలకు పంచారు.


అక్టోబరు 11వ తేదీన గుల్బర్గా జిల్లా చిత్తాపూర్ సెంటర్లో మరొక ఓపెన్‌హౌస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 30 మంది హాజరయ్యారు. సో॥ దేవేంద్రప్ప శ్రోతలను ఆహ్వానించారు. సో॥ గజేంద్రసింగ్ "ఆధ్యాత్మికత యొక్క ఆవశ్యకత"ను గురించి హిందీలో మాట్లాడారు. సో॥ రాజుకళంపూర్కర్ 'మాస్టర్, మిషన్, మెథడ్ అనే అంశంమీద కన్నడంలో మాట్లాడారు.


అక్టోబరు 13వ తేదీన గుల్బర్గా రైల్వేస్టేషన్‌లోని స్టేషన్ మాస్టరు ఛాంబరులో 30మంది రైల్వే ఉద్యోగులు సమావేశమైనారు. సో॥ గజేంద్ర సింగ్ ఆధ్యాత్మికత మరియు సహజ మార్గములను సంక్షిప్తంగా పరిచయం చేశారు. సో॥ శ్రీకాంత్ జోషి సహజమార్గము మరియు మన మిషన్‌ల గురించి హిందీలో మాట్లాడారు.





## కొత్త ప్రచురణలు

**కంప్లీట్ వర్క్స్ ఆఫ్ శ్రీరామచంద్ర**
పునఃముద్రణ 3 సంపుటిలు గల బాక్స్ సెట్‌గా ఈ ప్రత్యేక ప్రతిని విడుదల చేయడమైనది.





మై మాస్టర్
మరాఠీ



హార్ట్ స్పీక్ 2003



హార్ట్ స్పీక్ 2004
వాల్యూం-2 కన్నడ


ప్రిన్సిపల్స్ ఆఫ్ సహజ్ మార్గ్ – II తమిళంలో




ఎఫికసీ ఆఫ్ రాజయోగ – ఇన్ ది లైట్ ఆఫ్ సహజ్‌మార్గ్ ఇన్ స్పానిష్



సహజ్‌మార్గ్ కే దస్ నియమోంకి వ్యాఖ్య – స్పెషల్ ఎడిషన్



'రియాలిటీ ఎట్ డాన్',
హార్డ్ బౌండ్ – స్పెషల్



హార్ట్ టు హార్ట్ –
వాల్యూం I
మరాఠీ








## బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, ముంబై



దేశవాణిజ్య రాజధాని ముంబైలోని ఆశ్రమము 2004, ఫిబ్రవరి 6వ తేదీన వసంతపంచమినాడు పూజ్య గురుదేవులచే ప్రారంభించబడినది. మహారాష్ట్ర జిల్లా రాయఘడ్‌లోని పన్వేల్ పట్టణంలో ఈ ఆశ్రమము ఉన్నందున సామాన్యంగా ఈ ఆశ్రమము పన్వేల్ ఆశ్రమముగా అందరికీ తెలుసు. పూనే ముంబై ఎక్స్‌ప్రెస్ దారిలో ముంబైనుండి దాదాపు 22 కి.మీ. దూరంలోని పన్వేల్ ఉంది. చంగుకానా ఠాకూర్ ఉన్నత పాఠశాలకు ఎదురుగా 0.75 ఎకరము విస్తీర్ణంలో ఈ పన్వేల్ ఆశ్రమము ఉంది. పన్వేల్ రైల్వేస్టేషన్ నుండి నడిచి వెళ్ళేటంతటి దూరంలో ఈ ఆశ్రమం ఉంది.

ముంబైలో ఆశ్రమ నిర్మాణానికి ఎదురయ్యే ప్రధాన సమస్యలలో ఒకటి అధిక ధరలు గల ఆస్థి విలువలు. అభ్యాసీల నిరంతర కృషి మరియు మాస్టర్‌గారి ప్రోత్సాహం మరియు పట్టుదలచే ఈరోజు తన ప్రాభవాన్ని చాటుతూ ఈ ఆశ్రమము నిలబడి ఉండడాన్ని మనం చూడగలుగుతున్నాము.



మాస్టర్ 1999, జనవరి 24వ తేదీన, పన్వేల్ రైల్వేస్టేషన్ సమీపంలోని స్థలాన్ని నిశ్చయించారు. వారు ఆ స్థలంలో సత్సంగం నిర్వహించి, ఈ స్థలం ఆశ్రమానికి సరైనది అని నిర్ధారించగానే అభ్యాసీలు సంతృప్తి చెందిన భావనను ఎంతగానో పొందారు. మాస్టర్ దీనికి బాబూజీ మెమోరియల్ ఆశ్రమం అని పేరు పెట్టారు. భారతదేశమంతటా గల 5 బాబూజీ మెమోరియల్ ఆశ్రమాలలో ఇది ఒకటి. వారి కొరకై పనిచేయు అద్భుతమైన అవకాశంతో ఆశీస్సులందుకున్న అభ్యాసీల సహకారంతో ఆశ్రమ నిర్మాణం 1.5 సం॥ల కాలంలో పూర్తయ్యింది. 2004 ఫిబ్రవరి 6వ తేదీన ఈ ఆశ్రమము మాస్టర్‌చే ప్రారంభించబడింది. ఆశ్రమము రెండు అంతస్థుల భవనంగా, క్రింది భాగంలో మాస్టర్‌గారి కాటేజీ, భోజన ప్రాంతం, వంటగది, స్త్రీల వసతి ఉండగా కేటాయింపు గదులు, పురుషుల వసతి, మొదటి అంతస్థులో ఉండగా, ధ్యానమందిరం రెండవ అంతస్థులో ఉంది. CIDCO ద్వారా ఆశ్రమానికి పర్యవేక్షణ, అభివృద్ధి కొరకై కేటాయించిన 'హరిత ప్రాంతం' ఒక ఎకరం స్థలము కలదు.



మాస్టర్ ఈ మధ్యకాలంలో ఆశ్రమ విస్తృతికై ప్రణాళికను ఆమోదించారు. అందులో రెండవ అంతస్థులోని ధ్యాన మందిరానికి సమీపంలో అదనపు గదులు మరియు మాస్టర్‌గారి కొరకై కొత్తగా నిర్మించబోవు కాటేజీలు ఉన్నాయి.

ముంబై చుట్టుప్రక్కల గల అభ్యాసీల దైనందిన జీవనం ఉరుకుల పరుగులతో విశ్రాంతి లేకుండా ఉంటుంది. స్థానిక అభ్యాసీలు తమ దైనందిన జీవనంలోని ఉద్వేగాలను, వ్యాకులతలను మరచి పూజ్య గురువర్యుల దివ్య ఆశీస్సులతో ఉపశమిస్తూండడంచే సాధ్యమైనంత వరకూ ఆశ్రమంలో ఉండడానికి వారు ఎదురు చూస్తుంటారు.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india
For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.